చైనా నాయకుల నిజస్వరూపం

నాయకత్వదాహంతో కమ్యూనిస్టు ఉద్యమంలో చిచ్చు పెడుతున్న విచ్ఛిన్నకారుల ఆటలు కట్టించాలని సోవియట్ కమ్యూనిస్టు పత్రిక "పార్టీ లైఫ్" విజ్ఞప్తి

[అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో చీలికలు సృష్టిస్తున్న చైనా కమ్యూనిస్టుపార్టీ నాయకుల చర్యలను విమర్శిస్తూ సోవియట్ కమ్యూనిస్టు పార్టీ పత్రిక "పార్టీ లైఫ్"లో ప్రచురించిన వ్యాసం ముగింపుభాగం ఇది మొదటిభాగాన్ని క్రితం ఆదివారం 'విశాలాంధ్ర' పంచికలో ప్రకటించాము.

ఇతర కమ్యూనిస్టు పార్టీలతో చైనా నాయకుల సంబంధాల తీరు తెన్నులను పరిశీలిస్తే వారి నాయకత్వాపేక్ష స్పష్టంగా వెల్లడవుతున్నది. పెకింగ్ నాయకులు తమ తప్పుడు అభిప్రాయాలతో ఇతరులను కొసించ జూస్తున్నారు. ఇతర పార్టీలపైన వాటిని బలవంతాన రుద్దజూస్తున్నారు. వారు అచ్చం "మతాధిపతుల"వలె ప్రవర్తిస్తున్నారు. ఇతర పార్టీల కార్యకలాపాల విషయంలో వారు అయాచిత సలహాలు గుమ్మరిస్తున్నారు. ఇతరపార్టీల అంతరంగికవ్యవహారాలలో సగ్నంగా జోక్యం కల్పించుకొంటున్నారు.

పూర్తిగా విరుద్ధమైన జాతీయతా వైఖరులను రాహాటంగా చైనా కమ్యూనిస్టుపార్టీ నాయకులు ఇప్పుడు చేపట్టారన్న విషయాన్ని బూర్జువా వర్గాలు గమనిస్తున్నవి. ఉదాహరణకు జపానులో పాంథపక్షమైన లిబరల్ డెమొక్రాటిక్ పార్టీకి చెందిన ప్రముఖ నాయకుడు మట్సుమురా అనేకసార్లు పెకింగును సందర్శించి చైనా కమ్యూనిస్టు నాయకులతో స్నేహ సంబంధాలు నెలకొల్పుకొన్న విషయం బహిరంగమైనది. తదితర పెకింగ్ రాజకీయవేత్తలతో నుదీర్ఘ సంభాషణలు సాగించిన అనంతరం ఏమని చెబుతున్నాడో వినండి. "కమ్యూనిజానికి చైనా జాతీయవాదం పూర్తిగా భిన్నమైన దన్న నమ్మకం తనకు కలిగిందని, "పెకింగ్ విధానానికి ప్రోద్బలశక్తిగావున్నది కమ్యూనిజం యొక్క పునాదేగాదని అది మరొకటి అని, హో న్ జాతి యొక్క జాతీయ చైతన్యమే ఆ ప్రోత్సాహ శక్తి అని" తాను గ్రహించినట్లు ఆయన చెబుతున్నారు.

మార్క్సిజం కేవలమొక మేలిముసుగు

లండన్‌వాణిజ్యవేత్తల పత్రికయైన "చైనా బిజినెస్ టైమ్సు" చైనా నాయకుల లక్ష్యం ఎలా వర్ణిస్తున్నదో చూడండి. పెకింగ్ దర్బార్ వెనుక దాగివున్న వాస్తవమైన రాజకీయ పరిస్థితిని గురించి ముచ్చటిస్తూ, ప్రస్తుతం పెకింగ్ అవలంబిస్తున్న వైఖరుల లోని అంతర్యాన్ని తమ పాఠకులు గ్రహించాలని "బిజినెస్ టైమ్సు" ఉద్బోధిస్తున్నది. తమ వైదిక లక్ష్యాలను ప్రదేశిక సన్నగ కాంక్షను ఒక మేలి ముసుగుగా మాత్రమే చైనా నాయకులు ఇంక వరకు మార్క్సిజాన్ని వాడుకొంటూ వచ్చారన్న సంగతిని గ్రహించమని ఆ పత్రిక తన పాఠకులను ఉద్బోధిస్తున్నది. చైనా ఇటీవల తీవ్రతరం చేస్తున్న ప్రచారంలోని వర్గ సంబంధమైన అంశాన్ని ప్రత్యేకంగా గమనించమని ఆ పత్రిక పక్కాదేస్తున్నది.

చైనా నాయకులు అనుసరిస్తున్న జాతీయతా ముఖాదారీ విధానాన్ని, కమ్యూనిస్టుఉద్యమంలో చీలిక అనివార్యం అంటూ వారు సాగిస్తున్న ప్రచారాన్ని చూసి సోదర పార్టీలు ఆ గ్రహావేశం పొందుతున్నాయి.

జర్మనీ సోషలిస్టు యూనిటీ పార్టీ కేంద్ర కమిటీ అభిప్రాయాన్ని వ్యక్తంచేస్తూ, "సూపర్ డ్యూపర్‌లాండ్" ఇలా వ్రాసింది: చైనా కమ్యూనిస్టుపార్టీ నాయకులు మార్క్సిజం-లెనినిజానికి దూరమైన, విపరీతమైన, పెటీ బూర్జువా జాతీయతా పెడధోరణితో కూడిన విధానాన్ని అనుసరిస్తున్నారు. ట్రాట్స్కీవాద స్వభావంగల విధానం అది. ట్రాట్స్కీవాద పోరాట పద్ధతులను అది బోధిస్తున్నది.

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కాస్ దాగ్దాష్ "చైనా నాయకులు ట్రాట్స్కీవాద ఊబిలోకి దిగజారారు" అని ఉద్ఘాటించాడు. "ఒకప్పుడు లెనిన్ పైట్రాట్స్కీ ఏ నేరాలోపణలైతే మోపాడో, ఆ లాంటి వాటినే ఈనాడు కృశ్చేవ్ నాయకత్వానగల లెనినిస్టు పార్టీ పైన వారు మోపుతున్నారు" అని ఆయన వివరించాడు.

గత ఫిబ్రవరిలో ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీ స్విస్‌లేబరుపార్టీ ప్రతినిధి వర్గాలు జారీచేసిన సంయుక్త ప్రకటనలో, "చైనా కమ్యూనిస్టుపార్టీ నాయకత్వం ఓంపెత్తు పోకడలతో అనుసరిస్తున్న పిడివాద భూయిష్టమైన, హానికరమైన, ప్రమాదకరమైన విధానాన్ని" ఖండించాయి. "ఈ విధానం కార్మికవర్గ ఐక్యతను, కార్మికవర్గం, ఇతర ప్రజల ఉమ్మడి పోరాటాన్ని దెబ్బతీస్తున్నద"ని కూడా అందులో స్పష్టంచేశారు.

సోవియట్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీపైన, సోదర పార్టీలపైన, వాటి నాయకత్వ సంస్థలపైన చైనానాయకులు సాగిస్తున్న నిందా ప్రచారాన్ని, చైనా నాయకుల విచ్ఛిన్నకర దర్యాలను, కమ్యూనిస్టు వర్గాల్ల పార్టీల అంతరంగిక వ్యవహారాల్లో వారు జోక్యం కల్పించుకోవడాన్ని, వారు తమ విధానాన్ని ఇతరులపై రుద్ద జూడడాన్ని ఆ సంయుక్త ప్రకటనలో విశదంగా ఖండించారు.

విచ్ఛిన్న ప్రమాదం వాస్తవం

చైనా నాయకులు సాగిస్తున్న విద్రోహ దర్యలను, వాటిని "సిద్ధాంతరీత్యా సమర్థించుకోవడానికి" వారు చేస్తున్న ప్రయత్నాలను

(పేజీ 5 వ పంక్తి: 148 వ పేజీ.)

ఉమ్మడి లక్ష్యం సాధనకోసం సాగించే ఉమ్మడి పోరాటంలో ఐక్యతను కాపాడటం ప్రధాన విషయంగా పరిగణించారు. "ప్రపంచంలోని కమ్యూనిస్టులందరు మార్క్సిజం - లెనినిజం యొక్క మహోన్నత భావాలతోను, ఆ భావాలకు కార్యరూపమివ్వడానికి సాగిస్తున్న ఉమ్మడి పోరాటంతోను సమైక్యం చేయబడుతున్నారు" అని 1960 మాస్కో సమావేశం ప్రకటన తెలుపుతున్నది. కాంతికోసం, సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా, జాతీయ స్వాతంత్ర్యం కోసం, సోషలిజంకోసం సాగించే పోరాటంలో సోదరపార్టీలన్నీ కలసికట్టుగా కృషిచేయడం పైననే ఈఐక్యత పటిష్టమవుతుంది కావటం అన్న అంశం అర్థమవుతుంది.

చైనా నాయకులు ఒక విషయాన్ని మిక్కిలి మీరినరీతిలో పక్కాణిస్తున్నారు. (ఫిబ్రవరి 6వ తేదీన 'పెకింగ్ రివ్యూస్ డెయిలీ' "రెడ్‌ఫ్లాగ్" పత్రికలలో ప్రచురితమైన వ్యాసంలో వారు ఆ పనే చేశారు.) ప్రస్తుత నిర్దిష్ట పరిస్థితులలో, కామిన్‌టర్న్ తరహా కేంద్రీకృత నాయకత్వం లేదు, ఉండకూడదని ఈ పరిస్థితులలో, సోదర పార్టీల మధ్య సంబంధాల విషయంలో మేజారిటీకి మైనారిటీ కట్టుబడి వుండాలన్న సూత్రాన్ని వర్తింప చేయవలసినవిధంగా అవసరంవున్నదనడం పూర్తిగా పొరపాటు" అని అ వ్యాసంలో పేర్కొన్నారు.

ప్రపంచ-రాజకీయకమ్యూనిస్టుపార్టీలన్నీ, విశిష్టమైన అంతర్జాతీయ బాధ్యతలను నిర్వర్తించడానికి స్వతంత్రంగా ముందుకురావడం వల్లనే కమ్యూనిస్టుల అంతర్జాతీయ ఐక్యత అది నుంచి నిలుస్తూ వచ్చిందన్న వాస్తవం ఎవరికి తెలియనిది?

నైతిక బాధ్యత

ఈ బాధ్యతలను నిర్వహించడం అంటే అర్థం అంతర్జాతీయ కమ్యూనిస్టు క్రమశిక్షణను పాటించడమే. ఇందులో ప్రధానాంశం నైతికాంశమే కాని, బాధిత సంబంధమైనదికాదు.

(మిగతా 6 వ పేజీ)

మానవాళి ముందున్న రెండే రెండు మార్గాలు

ఉజ్జ్వల భవిష్యత్తుకు సోపానం - శాంతిపథం
సర్వనాశనానికి హేతువు - యుద్ధ మార్గం

మానవజాతికి మహోపద్రవం తెచ్చిపెట్టగల మరొక ప్రపంచ యుద్ధం రాకుండా నివారించడం అత్యంత ముఖ్యకర్తవ్యంగా ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమం పరిగణించాలని ప్రపంచ కమ్యూనిస్టు పార్టీల స్టేట్‌మెంటు ఆదేశిస్తున్నది. ఎందుచేత?

గుర్తుంచుకోండి - మొదటి ప్రపంచ యుద్ధంలో కోటి మంది జనులు ప్రాణాలు కోల్పోయారు. మరొక రెండు కోట్ల మంది వికలాంగులయారు. రెండవ ప్రపంచ యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య అయిదు కోట్లకు, వికలాంగులైన వారి సంఖ్య 2 కోట్ల 80 లక్షలకు పెరిగింది. మరి అణ్వస్త్రాలతో జరిగే మూడవ ప్రపంచ యుద్ధంలో మానవజాతికి వంతమించే నష్టాలు, కష్టాలు ఏ-తగా వుంటాయో ఊహించండి.

మరచి పోకండి - మొదటి ప్రపంచ యుద్ధం మొత్తం ఖర్చు 20,800 కోట్ల డాలర్లు; రెండవ ప్రపంచ యుద్ధం మొత్తం ఖర్చు 1,39,400 కోట్ల డాలర్లు. ఆ రెండు యుద్ధాలకు ఖర్చు పెట్టిన మొత్తాలతో ప్రపంచంలోని ప్రతి కుటుంబానికి అయిదు గదుల ఇల్లును నిర్మించి, ప్రపంచంలోని బాలబాలికలందరికి ఉన్నత విద్య చెప్పించి, ప్రపంచ జనాభాలో ప్రతి అయిదునేల మందికి ఒక పెద్ద ఆసుపత్రి కట్టవచ్చు.

కోట్ల సంఖ్యలో అన్నార్తులు

గమనించండి-అమెరికా సేకరించిన లెక్కల ప్రకారం ఈ నాడు ప్రపంచంలోని మూడు వందల కోట్ల జనాభాలోను మూడింట రెండు వంతుల జనులకు పుష్టికరమైన ఆహారం లభ్యం కావటంలేదు. ప్రపంచ జనాభాలో 100 కోట్లమంది నిత్యం అర్ధాకలితో మాడుతున్నారు. తగినంత తిండి లేనందున వారి ఆయుఃప్రమాణం సగానికి సగం తగ్గిపోతున్నదని డాక్టర్లు అందనా వేస్తున్నారు. ప్రపంచమొత్తం మీద 30 కోట్లుమొదలు యాభై కోట్ల వరకు అక్షరాస్యులు ఐయిపోతున్నారు.

గ్రహించండి- ప్రపంచంలో మే పేటా 12,000 కోట్ల డాలర్లు పైబడి నిరుపయోగాలకు ఖర్చు పెట్టబడుతున్నట్టు నివేదికలు అందనా వేస్తున్నారు. ఇంత పెద్ద మొత్తాలు యిలా వృథా అయిపోతుంటే, దేశ దేశాలలోని ప్రజల జీవన స్థితిగతులు ఎలా వున్నాయో చూడండి.

ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలలో నివసిస్తున్న కోటానుకోట్ల ప్రజలకు వైద్య సౌకర్యాలు లేవు. క్రాగడానికి మంచినీటి సరవరాకైనా వారు నోచుకోవటం లేదు. వారు మురికి కూపాలలో నివసించవలసి వస్తున్నది. లాటిన్ అమెరికా దేశాల జనాభాలో సగంమంది, ఆసియా దేశాల జనాభాలో మూడింట రెండువంతుల జనం, ఆఫ్రికాలోని జనాభాలో నాలుగింట మూడు వంతుల ప్రజలు నిరక్షరాస్యులుగా వున్నారు.

ప్రపంచంలోకల్లా సౌభాగ్యవంతమైన దేశమని చెప్పబడే అమెరికాలో మూడున్నర కోట్ల జనం, అంటే మొత్తం ఆ దేశ జనాభాలో అయిదోవంతు, దారిద్ర్యంలో నివసిస్తున్నారని ప్రెసిడెంట్ జాన్సన్ తమధ్యనే ప్రకటించాడు. ఆ దేశంలో కూడా వైద్య సౌకర్యాలు, విద్యాసౌకర్యాలు తగినంతగా లేవని అమెరికా అధికారులే అంగీకరిస్తున్నారు.

ఆయుధాల ఖర్చులో అయిదోవంతు చాలు

ప్రస్తుతం ప్రపంచంలో ఆయుధాలకోసం సాలీనా ఖర్చు పెట్టబడుతున్న మొత్తంలో అయిదోవంతు మొత్తాన్ని అర్థికంగా వెనుకబడిన దేశాల అభివృద్ధికి మళ్లిస్తే చాలు. ఆ దేశాలు వచ్చే 20, 25 సంవత్సరాలలోను, బ్రిటన్, ఫ్రాన్స్‌ల ఉత్పాదక స్థాయిని చేరుకోగలవు. ఇప్పుడు ప్రపంచంలో సైనికావసరాలకోసం ఖర్చు పెట్టబడుతున్న మొత్తంలో అయిదో వంతు డబ్బుతో బిలాయ్ ఉక్కు కర్మాగారాలవంటి 86 కర్మాగారాలను నిర్మించవచ్చు; లేదా అశ్వన్‌డామ్‌వంటి 17 డాములను నిర్మించవచ్చు.

గంగానది, ఉపనదులపై 50 విద్యుత్కేంద్రాలు

గంగానది, దాని ఉపనదులపై యాభై విద్యుత్కేంద్రాల నిర్మాణానికి సంబంధించిన పథకంపనకటి దాలాకాలంగా అమలులోనికి రాకుండా మూలపడివున్నది. ఈ పథకం అమలుకోవస్తే, వరదప్రమాదం పూర్తిగా తొలగిపోవటంతో పాటు, 65 లక్షల హెక్టార్ల భూమి సాగులోకి వస్తుంది, విద్యుచ్ఛక్తి పుష్కలంగా ఉత్పత్తి అవుతుంది. ఇండియా, నేపాలు దేశాలు పారిశ్రామికరంగం కావడానికి ఈ పథకం ఎంతో తోడ్పడుతుంది. ఇలాంటి భారీ పథకం నిర్మించడానికి, ప్రస్తుతం వ్యర్థంగా వ్యయమవుతున్న సైనిక ఖర్చులలో అయిదోవంతు సరిపోతుంది.

కాంగోనదిపై ప్రాజెక్టు

ఆఫ్రికాలోని నదులన్నింటిలోకి పెద్దది కాంగోనది. ఈ నది జలాలు 1700 మీటర్లు పెడల్పు లోయగుండా సముద్ర గర్భంలో కలుస్తున్నది. ఈ నదిపై పెద్ద ప్రాజెక్టు నిర్మించవచ్చు. ఆ ప్రాజెక్టు నిర్మాణం వల్ల

(మిగతా 6 వ పేజీలో)

విశాలాంధ్ర

చిన్నకథ:

"హత్యా!... ఆత్మహత్యా!!"

ఆరుగంటల సైరను అదేపనిగా అరుస్తూవుంటే, ఆత్రంగా పనిలో ప్రవేశించడానికి హడావిడిగా కూలిజనం పరుగులు తీస్తున్నారు. కాంక్రీటు వాళ్ళు పోటీపడుతూ పోతూవున్నారు. కొద్దిమంది టిపిన్ క్యారియర్లు చేత్తో పట్టుకొని, మరికొంతమంది సైకిళ్ళ మీద క్యారియర్లు పెట్టుకొని మిల్లువైపు వేగంగా వెడుతున్నారు. ఏకొద్దిగా ఆలస్యమైనా ప్రైముకు సరిగా మిల్లుకు చేరుకోకపోయినా ఆరోజు పని లేదు. ఆ దుకు జీతంరాదు. పైగా ఆరోజు పనికి హాజరుకాలేదని గైరు హాజరు కింద అరనిపైన రికార్డు నమోదవుతుంది. అందుకే అరు గంటల సైరను అరిస్తే ఇక అతను మిల్లు వైపు పరుగెత్తాల్సిందే.

రాపువుడు స్పిన్నింగు డిపార్టుమెంటులో సైడరు పనిలో మంచి నైపుణ్యం సంపాదించినా, తన జీతమనందు, పనియందు మాత్రం లేదు. తాను నాలుగేళ్ల నుండి పనిలో నిపుణతసంపాదించి నేర్పుగా పైడు చూస్తూవున్నాడనీ కార్మికునిగానే వుండిపోయాడు. పర్మనెంటు కార్మికునిగా ప్రమోషన్ ఇవ్వలేదు. అదీ కార్మికునిగా వున్నంతకాలం. ఆ డిపార్టుమెంటులో ఏ పర్మనెంటు కార్మికుడైనా రానట్లయితే అతని స్థానంలో తాను పని చెయ్యాలి. లేకుంటే, ఇంకెక్కడయినా పని ఉంటే చెయ్యాలి. లేదా వాపను పోవాలి. ఇలా వాపను పోవడం ఒక నెలలో పని వస్తుంది రోజులు కూడా వస్తూ వుంటాయి. వర్షాకాలం అయితే మరీ విపరీతం. మిషన్లు ఆగిపోవడం ద్వారా బదిలీ కార్మికులకు ప్రతి రోజూ కొంతమంది వాపను పోవడం తప్పదు.

రాపువుడు త్వరత్వరగా వసుగెత్తుకుంటూ మిల్లు వద్దకు చేరుకొని, మిల్లుక్యాంటీనులో దూరాడు. ఎండి పోయినరెండు నాన్‌రొట్టెలు తీసుకొని రాత్రి డ్యూటీ వారికోసం తయారుచేసిన 'చా' (టీ) ఇంకా మిగిలిపోయిన దానిలోనుంచి మిల్లులో వాడి పనికిరాక వేస్టు అయిపోయిన ఇ. యస్. బి. అని మొత్తం పదిరూపాయిల నాణా పోతుంది. ఇక వచ్చిందాంతో సంసారం సాగడం మహాకష్టం, ఇకపోతే కొత్త అప్పులు చేయాలి. లేదా అన్నిటికి వడ్డీలు కట్టాలి. పోతే అప్పులిల్ల తేలుకుంది. మరలా నెలకు మరికొంత అప్పు పేరు కొంటుంది. ఇది తీరని సమస్య.

రాపులుకు పై వంగతులూ, ప్రొద్దున పదో తారీఖు అన్నది మనస్సులో మెదలగానే మనస్సు చంచలమైపోయింది. టీ తాగి పనిలోకి బయలుదేరాడు. తాను ఎలా లోపలికి వెళుతున్నాడో తనకే తెలియదు, తిలవంచుకొని వెడుతున్నాడు. తాను ఎటుపోతున్నాడో తనకే తెలియదు.

ఎదురుగా వస్తున్న దలమయ్య "కాస్త వుంది కొట్టారా" అన్నాడు. అప్పుడుగాని తానెటు వెళుతున్నది జ్ఞానం రాలేదు. దొడ్డి వైపు వెడుతున్న రాపులు వెనుకకు తిరిగి

(మిగతా 6 వ పేజీలో)

శ్రీ ఆర్.సి. మల్లేశ్వర్

నైట్‌లోనూ ఒక్కొక్క రోజు వాపను పోయాడు రాపువుడు. అదీ మూవర్ వైఇన్చార్జి ప్రతిమాలి పేరేది పార్టు మెంటులో పనిచేయగా మొత్తం వదహారురోజులు పని ఇప్పటికి అయ్యింది. ఇకపోతే మూడురోజులు పనిదొరికితే మహామెక్కువ. పోగాపోయిన నెలలో పద్దెనిమిదిరోజులు మాత్రం పని దొరికింది, రెండురోజులు కరెంటు లేదని వాపను, నాలుగురోజులు పనిలేదని వాపను రెండురోజులు కరువుపొస్సిలో కంపు.

తెల్లవారితే పదో తారీఖు మొత్తము అందరికీ జీతాలు ఐస్తాడా అవుతాయి. జీతాలరోజు వచ్చిందంటే ప్రాణం లేచి రావలసిన రాపువులకు ప్రాణంపోతుంది.

పర్మనెంటు వర్కరు పెడుకూళ్ళు వద్ద మూడునెలలక్రిందట బట్టలకు గాను తీసుకొన్నాడు ముప్పై రూపాయలు. దానికింద ఇంకా ఏమీ చెల్లించలేదు. కిరాణా అంగడి క్రిష్ణారావువద్ద వారిన రేషన్ బాకీ నంబై రూపాయలు. ఇకపోతే ఇంటద్దె రెండ్నెల్ల బాడుగ ఇరవై రూపాయలు వుంది. భార్య కాసుపు సందర్భంగా నెలవడీకింద తెచ్చిన 50 రూపాయలకు పదికి ఒకటివంతున ప్రతినెలా అయిదురూపాయలు వడ్డీ కట్టాలి. ఇక కట్టెలకూ చిల్లరపల్లర అప్పులకూ పదో పదిహేనో కావాలి. అంతా సూటాయాలై రూపాయల అప్పు రాపువులకు.

తనకు ప్రతి నెలా వచ్చేది 45. 40 కంటే మిందదు, అందులోనూ 'పండవి' కాంటీనపి

ముచ్చటైన ముద్రణకు
స్వతంత్ర
ఆర్టు ప్రింటర్సు
విశాలాంధ్ర బిల్డింగ్స్,
విజయవాడ-1

ఏజెంట్లు కావలెను
1965 క్యాలెండర్లు మరియు డైరీల కొరకు
ఉచిత ఏజెన్సీ సరతులకై వ్రాయండి.
IMPERIAL CALENDAR Co.(P)Ltd,
20 Sova Bazar St. CALCUTTA-5.

నారసింహాలేహ్యం

జంగాలు జేరింది. మేహము, విక్కాక నిస్సత్తువను హరించి వీర్యవృద్ధిని, బలమును, రక్తవృద్ధినికలిగించును.20తు. డబ్బీ రు.3-6-0

రోజాపుష్ప లేహ్యము

ఆకర్షణం, గర్భవాతం, మలబద్ధకం హరించి దక్కగా విరేచనమును, జీర్ణశక్తిని కలిగించును. 15 తు. డబ్బీ రు. 1-4-0, పోస్టేజి రు. 1-1-0. మా క్యాటలాగు, క్యాలండరు ఉచితం. పి.సి.ఏ. అండ్ కో., ఆయుర్వేద సమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా.

GUARANTEED SMOOTH WRITING

FITTED WITH TIPPED 'FEATHER TOUCH' NIB IN GOLD OR SILVER CAP —WE ALWAYS GUARANTEE SMOOTH WRITING FOR BEGINNERS, YOUNG OR OLD — ALWAYS INSIST ON THE BEST—INSIST ON WESTEND

PRICE Rs. 4/50.

FITTED WITH TIPPED 'FEATHER TOUCH' NIB

WESTEND

SRICHAND & BROTHERS

21, CANNING ST, CALCUTTA-1. • 235, JANJIKAR ST, BOMBAY-2.

హాయిగా వెళ్లవచ్చు...
కాలం వృధాచేయకుండా
స్వంతంగా
హెర్క్యులిస్
బైసికిల్ కొనుక్కోండి

బస్‌స్టాపు దగ్గర పడిగాపులు గాస్తూ ఉండక్కరలేదు. క్రిక్కిరిసి ఉన్న బస్‌లలో ప్రయాణం చెయ్యనక్కరలేదు. మీస్వంతం ఒక అందమైన బాగా తిరిగే హెర్క్యులిస్ ఉంటే మీ క్లాసులకు టైముకు వెళ్లవచ్చు, స్నేహితులను కలుసుకోవచ్చు, కాలంవృధాపుచ్చకుండా కలిసి చదువుకోవచ్చుకూడా. హెర్క్యులిస్ సైకిల్ కంటె ఎక్కువైనది — నమ్మకమైన వాహనము. నిర్వహణ అంత కష్టం లేకుండా మీ సైకిల్ అవసరాన్ని తీరుస్తుంది!

హెర్క్యులిస్ నేడు నిర్మింపబడే విశిష్టమైన సైకిల్

ఇండియాలో అన్నిసాధన సదుపాయాలు కలిగిన పెద్ద సైకిల్ ఫ్యాక్టరీలో హెర్క్యులిస్ నియమాలకు సంబంధించిన అతి జాగ్రత్తగా నిర్మింపబడినది. ఈ సైకిల్ నిర్మాణము ప్రపంచంలో సైకిల్ తయారీదారులుగా కీర్తిప్రదమైన డన్‌లాప్ ఇన్‌వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్, యు.కే. వారి సాంకేతిక శిక్షణానుభవ ఫలితము.

ఉ.ఎ. ఫైట్స్ అండ్ కంపెనీ, బొంబాయి-20

యువతీ - యువకుల సహ విద్యలో చిక్కులు

వాటిని జయప్రదంగా ఎదుర్కొంటున్న సోవియట్ పాఠశాలల అనుభవం

యుక్తవయస్సు వచ్చిన బాలబాలికులకు సహవిద్య - ఈ మాట అనగానే అదేమిటన్నట్టుగా కనుబొమలు ఎగురవేసేవారు కొందరుంటారు. ఎందుచేతనంటే దానిలో యువతీ యువకుల మధ్య సంబంధాలు సక్రమంగా వుండేటట్టు చేసే చిక్కు సమస్య వస్తుంది. సోవియట్ యూనియన్‌లో ఆ సమస్యపట్లపేర్కొన్న దృక్పథాన్ని సంభాషణల రూపంలో యీ వ్యాపకర్త వివరిస్తున్నారు.

"అయితే, మీ సహ విద్యావిధానాన్నిచూస్తే యువతీ యువకుల మధ్యనుండే సంబంధాలు సెక్సుమీద (లైంగిక సంబంధాలపై) ఆధారపడి లేవని నేను నమ్మలేకపోతున్నాను. అది ప్రకృతి సహజం. దాన్నుంచి తప్పించుకునే మార్గం మీరేమైనా కనిపెట్టారా?"

"మొట్టమొదటి విషయం అది ప్రకృతి సహజం అని మీరు చెప్పే అర్థంతో మేము ఏకీభవించం. మానవ మనస్తత్వం లోనిదే సూత్రాలూ, ప్రకృతి సూత్రాలు ఒకటికావు. అని ఎక్కువగా మానవ సమాజపు సూత్రాలవుతాయి, మానవుడు సంఘజీవి. ఉన్నతమైన అభివృద్ధి స్థాయిని చేరుకున్న సమాజంలో అతడు జీవిస్తున్నాడు సమాజం ఒక లౌకిక రంగంలోనేగాక, మానవ సంబంధాల విషయంలో, ప్రత్యేకించి నీతివియమాల విషయంలో కూడా యీ ఉన్నత స్థాయిని చేరుకుంది. మానవుల మధ్యనుండే సంబంధాలు ప్రకృతి సూత్రాలను బట్టే వుంటాయనడం, మానవుడు కేవలం ఒక మాట్లాడే జంతువు అనడంతో సమానం. అయితే ఇక ప్రేమ సంగతేమిటి?"

శరీర శాస్త్రము-ప్రేమ

"సెక్సు (లైంగిక) ఆకర్షణ, ప్రత్యేకించి యువతీయువకులలో ఒక ముఖ్యమైన లక్షణం అనే విషయాన్ని మీరు తోసి పుచ్చడానికి ప్రయత్నించడం లేదనుకుంటాను. మీరలా చేస్తున్నారా?"

"సంగతాచి మాత్రమే అలా అంటారు. సెక్సు (లైంగిక) ఆకర్షణ ఒక లక్షణ మనేమాట నిజమే. కాని మా దృష్టిలో ప్రేమ అనేది కేవలం శరీర శాస్త్రమే అవదు. ప్రేమలో ఎంతో నైతికాభివృద్ధి ఇమిడి వుంది అని ఏంగెల్స్ చాలా కాలం క్రిందటే చెప్పాడు. యువజనుల విషయంలో కూడా అంతే. మా దేశంలోని యువజనులను పరిశీలించిన మీదట నేను చెప్పేదేమంటే, వారి మధ్యనున్న సంబంధాలలో రొమాంటిక్ (పరస్పర కర్షణ) భాగం ఎంత ఎక్కువ అవుతుందో వారి ప్రేమ అంత ఆదర్శవంతం చేయబడుతూ వుంటుంది. అందులో ఎక్కువ ప్రాబల్యం గలిగా వుండేవి వుద్వేగాలు, పరస్పర గౌరవం, దయ, చింత, యువకులలో నైతిక విలువలు ఎంత ఎక్కువగా వుంటే యీ ఉద్వేగాలు అంత ప్రబలంగా వుంటాయి. ప్రేమ సెక్సు (లైంగిక) ఆకర్షణను గొప్పదానిగా చేస్తుంది. దానికి ఒక అద్వితీయమైన లక్షణాన్నిస్తుంది. మానవుడు ఇనివరకు తనలో వున్నాయనిగానివుంటాయని అనుకోని సౌందర్యాన్ని శక్తిని గాని బహిర్గతంచేస్తుంది.

"ఈ సందర్భంలో మాస్కోలోని ఒక బోర్డింగు స్కూలులో జరిగినసంఘటన గుర్తుకు వస్తోంది. ఒక సీనియర్ విద్యార్థి వుండేవాడు. క్రమశిక్షణా రాహిత్యానికి, ఇతరుల తప్పులెన్నడానికి, పెద్దవాళ్ళపట్ల అగౌరవాలపట్ల మొరటుగా ప్రవర్తించడానికి పేరుమోశాడు. ఒకసారి అతణ్ణి స్కూలునుంచి వెళ్ళగొట్టాలనే సమస్యకూడా వచ్చింది. అతడు ఆకస్మికంగా ప్రేమలోపడ్డాడు, అతనిలో గొప్ప అవగాహన శక్తి వచ్చింది. అతని ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అతడు పూర్తిగా మారిపోయినట్లు తెలుసుకున్నారు. తాను ప్రేమించిన పిల్లపై అతనికి ఏర్పడిన విశ్వాసమే ఇదివరకు అతనిలో వున్న మొరటుతనాన్ని, తప్పులెన్నే స్వభావాన్ని పూర్తిగా నిర్మూలించింది. పరస్పర ఆకర్షణవల్ల అతనిలో ఉద్భవించిన ఆ తొలి ప్రేమ అతన్ని తన దృష్టిలోనే గాక ఇతరుల దృష్టిలో కూడా గొప్పవాణ్ణి చేసింది.

"దాన్యంగా ప్రేమకు ప్రాతిపదిక సెక్సు (లైంగిక) స్వభావమే. అంతరంగికంగా, ప్రేమికుల ప్రవర్తన ఆ సెక్సు (లైంగిక) కోరికనే కాదు. కాదు. దానిలోవుండే ముఖ్యాంశాలు పాతివ్రత్యము, ప్రేమకోసం సాహసకృత్యాలు చేయడం."

"ఆ కథ ఎలా అంతమైంది? వారిద్దరూ పెళ్ళిచేసుకున్నారా?"

"నాకు తెలియనంతవరకు ఇంకా పెళ్ళికాలేదు. హైస్కూలులో చదివే సీనియర్ విద్యార్థులలో పెళ్ళిళ్ళు జరగడం చాలా అరుదు. దాదాపు లేవనే చెప్పవచ్చు".

నైతిక విద్యా ప్రభావం

"దాన్ని మీరెలా వివరిస్తారు?"

"ఇది అంత తేలికైన ప్రశ్నేమీ కాదు. బహుశా దానికి ఒకటి కంటె ఎక్కువ సమాధానాలే వుంటాయి. ఒక్క ఇంటి సమస్య తప్పితే బాకీ సమస్యలు పెద్ద అటంకాలేమీ కావు. ఆ ఇంటి సమస్య కూడా తాత్కాలికమైనదే. రష్యాలోను, కొన్ని ఇతర దేశాలలోను అడపిల్లలు 18 వ ఏట పెళ్ళిచేసుకోవచ్చు. యూగోస్లావియా, జర్మనీయా, అల్బేనియాలలో 16 వ ఏటనేకూడా పెళ్ళి చేసుకోవచ్చుట.

"దానికి కారణాలు ఎక్కువగా శరీరానికి సంబంధించినవి. మా పాఠశాలలలో సీనియర్ తరగతులలో వుండే యువతీ యువకులపట్ల సంబంధాలు సెక్సుకు (లైంగికానికి) సంబంధించిగా కంటా ఇతర విధాలుగా అభివృద్ధి అవుతాయని ఇనివరకే చెప్పాను. ఇని ఉపాధ్యాయులైన మేము వమ్మేదేగాక యువతీ యువకులుకూడా అలాగే అర్థిస్తాము.

"అది మేమెలా చేస్తున్నామంటారా? బహిరంగం లేకుండా చెప్పాలంటే, దానికి ప్రత్యేక పద్ధతి అంటూ ఏదీలేదు. సెక్సును గురించిన (లైంగిక) విజ్ఞానాన్ని ఏదో ప్రత్యేక పద్ధతులలో బోధించం. మిగతా విషయాలలో అది ఒక భాగంగానే చెబుతాము. ఇంకా వివరంగా చెప్పాలంటే మొత్తం నైతిక విద్యా క్రమంలో అది ఒక భాగంగా మాత్రమే వుంటుంది. మా అభిప్రాయంలో యువతీ యువకులను వేధించే వారికి సెక్సు (లైంగిక) విషయాలమీద బాల్య వివాహాలు వచ్చి రావని ఉన్యాసాలివ్వడం తప్పు. దీనివల్ల వ్యతిరేక పరిణామాలు వస్తాయి. వారిలో చెడు ఆసక్తి కలుగుతుంది.

సీనియర్ విద్యార్థులకు మేమొక వాతావరణాన్ని సృష్టిస్తాం. అందులో సెక్సు (లైంగిక) సంబంధాలకు ప్రాధాన్యత వుండదు. దానివల్ల యువతీయువకుల మధ్య నుండే సంబంధాలు ఒక్క మార్గంలోనే అభివృద్ధి అవుతాయి అనే అలోచన వారికి రాదు. యువతీ యువకులు కలిసి చదువుకోడానికీ, ఒకరి కొకరు సహాయం చేసుకోడానికీ, ఏవైనా ఒక సృజనాత్మకమైన దానిమీద కలిసి పనిచేయడానికి కలిసి ఆడుకోవడానికి పెంపొందించడానికి కలిసి జీవనం చేయడానికి అలవాటుపడితే, యువకులు యువతిని తనకు కాబోయేభవనాగారపు ఇంత కర్తగా మాత్రమే చూడలేరు. అంతకంటే ఎక్కువ

రచన:

ఆర్థర్ పెత్రోవిస్కీ

మాస్కో టీచర్స్ ట్రెయినింగు సంస్థలో మనస్తత్వశాస్త్ర శాఖ అధిపతి.

గానే చూడడానికి అలవాటు పడతారు. యువతీ యువకులలో ఒకరిపట్ల ఒకరికి ఆసక్తి కలిగిందడానికి మేము ప్రయత్నించేది వారిద్దరూ స్త్రీ పురుషులై నందువల్ల కాదు. వారిద్దరికి సమిష్టి ఆశయాలు, సమిష్టి లక్ష్యాలు, సమిష్టి ప్రయోజనాలు వున్నాయి, వారు ఉభయులూ చేసే సమిష్టి కృషి మీదనే వారి విజయం, సుఖాలు - దుఃఖాలు ఆధారపడి వుంటాయి. వారిద్దరి మధ్య ప్రేమ ఏర్పడికీ అది బహుముఖంగా అభివృద్ధి చెందుతుంది. అది మందగించదు. వక్రమార్గాలు పట్టదు. వారిద్దరి మధ్యనున్న సంబంధాన్ని నిలబెట్టేది, అభివృద్ధిజేసేది అయిన ఉద్వేగ శక్తి వెనకాల వుంటుంది.

"ప్రేమ నామాకర దృష్టి: ఇది ఒక విధరీతంగా తోడవచ్చును. "ప్రేమ అనేది ఇద్దరు మనుష్యుల సమిష్టి అహంకారం" అని ప్రాంచివారంటారు, కాని ఆ పామెర మాట చాలా పాతది. అనాదికాలంనుంచీ అ భావం, ఒకరి వ్యక్తిత్వాన్ని తెలిపే పవిత్రమైన మాటగా వుండేపోయింది. అతడు గనుక సాంఘిక భావాలుగల బాధ్యతగలవాడే జీవిస్తే అది ఇ.కా తెత్రంగాను ప్రకాశవంతంగాను వెలుగుతుంది. అతడా విధిసరాలకు దూరం అయితే జీవించి పోతుంది. శత్రిస్తుంది. మా అనుభవం తెల్పుతున్నదేమంటే, మాపాఠశాలల్లో అదుగుగా ఎదురయ్యే సెక్సు (లైంగిక) సమస్య సామాన్యంగా, కొన్ని ప్రత్యేక పద్ధతులవల్ల ఏల్ల పిల్లవారు స్కూలు యొక్క సమిష్టి జీవితం నుంచి, దాని ప్రయోజనాల నుంచి, లాభదాయకమైన, స్నేహపూర్వకమైన ప్రభావం నుంచి దూరం కావడం వల్లనే వస్తోంది. వారిలో అణగియున్న ఉద్వేగాలు, అప్పుడు సెక్సు (లైంగిక) అన్యోన్యతద్వారా బయటపడతాయి. అప్పుడు వారికి మిగిలివున్న మార్గం అదొక్కటే.

సాంఘిక వాతావరణం

"మరొక విషయం కూడా వుంది. అది మన స్తత్వానికి సంబంధించినది. సెక్సును గురించి చిన్న పిల్లలకు కలిగే భావాలు వారి తల్లిదండ్రులనుంచీ, సమాజం నుంచీ వస్తాయి. అది మనం ఎల్లప్పుడూ జ్ఞాపకం వుంచుకోవాలి. మా దేశంలో యువజను లెవరూ బూతు బొమ్మలనుగాని, పుస్తకాలనుగాని, దలన చిత్రాలనుగాని చూడరు. దట్టర్యాత్మ అని విషేధించ బడ్డాయి. ప్రూరత్వాన్ని కీర్తించే, స్త్రీని విలాస వస్తువుగా చిత్రించేవి అయిన పుస్తకాలు, దలన చిత్రాలూ కూడా మా దేశంలో వుండవు. మా సాహిత్యం, దలన చిత్రాలు, టెలివిజన్ యదార్థ జీవితాన్ని ప్రతిబింబిస్తాయి, మానవునిలో నున్న ఔన్నత్యాన్ని సౌందర్యాన్ని వివరంగా చూపుతాయి. యువకులలో ఉన్నతమైన నైతిక భావాలను కలిగిస్తాయి."

"అయితే మీ పాఠశాలలు నైతిక సమస్యలన్నిటినీ పరిష్కరించాయనీ, సెక్సు వల్ల సమస్యలేమీ రావడంలేదనీ అనుకోవచ్చునా?"

"అది చాలా తేల్చిచెప్పేయడం అవుతుంది. నైతిక శీలధారణంలో అనారోగ్యకరమైన సమస్యలు మాకు చాలా వున్నాయి. కాని అవి ఎక్కువగా పద్దతులకు సంబంధించినవే గాని సూత్రాలకు సంబంధించినవికావు. ఒక్కొక్క వయస్సు వారినుండి ఒక్కొక్క రకమైన సమస్యలు వస్తాయి. సెక్సుకు సంబంధించిన (లైంగికసంబంధమైన) సమస్యలను మా పాఠశాలల్లో ఏ దృష్టిదంతో చూస్తామో మీకు తెలియజేయాలని మాత్రమే అనుకున్నాను".

[పైన ఇచ్చినదంతా టూకామాత్రపు సంకలనం. కాని, సోవియట్ పాఠశాలల్లో సెక్సు (లైంగిక) సమస్యను ఎలా సంబాళించుతారు) అనే విషయంలో అనక్తిగల ఏ విదేశీ విద్యావేత్తల ప్రతినిధివర్గ నభ్యునితోనే నా ఇలాంటి సంభాషణ జరగవచ్చును.]

"నోరు మెదపకు"



ఇంట్లోకూడా అత్యవసర పరిస్థితి ప్రకటన

మానవుని శరీరం-మారుతున్న శాస్త్రం

శస్త్రంతో పనిలేని శస్త్ర చికిత్స

ప్రొఫెసర్ రాడ్‌జిక్ ఇస్లాంబెకోవ్ సాధనాన్ని స్విచ్ ఆన్‌చేశాడు. దానిముల్లు కదలలేదు. అంటే ఆ చుట్టుపట్ల అణురేడియేషను ఎక్కడా లేదన్నమాట. ఆ తరువాత అయన ఒక పుష్‌బటన్ నొక్కి "రోగిని తీసుకు రండి" అని ఆజ్ఞాపించాడు. అప్పుడిదుస్తులలో వున్న ఒక స్త్రీ ఆ గదిలోకి వచ్చింది. ఆమె రాగానే పైన చెప్పిన సాధనంలోని ముల్లుగంటలు వేస్తున్నట్లుగా దయలు చుట్టూ తిరిగింది. చిన్న చిన్న రంగులెట్లా మినుకుమినుకు మంటూ వెలగసాగాయి. ఆ సాధనానికి ప్రాణం వచ్చిందన్నమాట. క్రిందటి దినమే ఆ స్త్రీ రేడియో యాక్టివ్ అయోడిన్ ఒక మోతాదు తీసుకుంది. దాని ప్రభావమే ఆ యంత్రంలో మనకి కనబడుతోంది.

ఆమెకు ఎక్స్ అస్ట్రాల్కి గోయిటర్ (గండమాల) అనే వ్యాధి వచ్చి అది తీవ్ర రూపందాల్చింది. మెడవాచింది. కనుగుడ్లు పైకి వచ్చాయి. పూసిరి ఏర్పడం కష్టంగా వుంది. ఎందుచేతనంటే అగండమాల గుండెకాయ మీద కూడా ఒత్తిడి కలుగ జేస్తూంది.

ఆ స్త్రీ వచ్చి ఆ సాధనం వద్ద కూర్చుంది. అణురేడియేషను ఎక్కువ అయినట్లు దాని ముల్లు సూచించింది. ఆ తరువాత ప్రొఫెసరు ఒక కలాకంటాంటి సాధనాన్ని తీసుకొని దాన్ని ఒకతీగతో యంత్రానికి తగిలించి, ఆ కలాకను ఆ రోగి శరీరమంతటా, చేతులమీద, కాళ్ళ మీదపెట్టి వత్తిడించాడు. రేడియేషను తీవ్రతలో మార్పు ఏమీ కనబడలేదు. కాని ఆ కలాక గొంతు దగ్గర పెట్టేసరికి సాధనానికున్న ముల్లు ఒక్కసారి గిర్రున తిరిగింది.

ఎందుచేత అలా జరిగిందంటే, ఆమె గొంతులోనున్న థైరాయిడ్ గ్రంధి ఆమె తీసుకున్న రేడియో ఫార్మిక్ అయోడిన్ వంతును పీల్చుకుంది.

ఈ చికిత్సచేసిన కొద్ది రోజుల్లోనే ఆమె పరిస్థితి మెరుగైంది. ఆ మందులోని రేడియోఐసోటోపు గండమాలను కరిగించివేయ సాగింది. గొంతు వాపు తగ్గనారంభించింది. కమగుడ్లు మామూలు స్థితికి వచ్చాయి. గుండెకాయ యథావిధిగానే పనిచేస్తోంది. రోగి సుఖంగా వుంది. మంచి ఆకలి కూడా కలిగింది. తరువాత మరో కొద్ది రోజులకు ఆమెకు ఆ వ్యాధి పూర్తిగా వదుంలాయి అస్పత్రినుంచి ఇంటికి పంపివేయబడింది.

"కత్తిలేని శస్త్ర చికిత్స"

ప్రొఫెసర్ ఇస్లాంబెకోవ్ నడిపే అస్పత్రి అలాంటి శేషం దరిద్రలన్నిటినీ, వ్యాధికి చికిత్స జరగకముందు, జరిగిన తరువాత తీసిన ఫోటోలతోనహా అట్టేబెరుతుంది. ఈ మాదిరి గండమాలకు జరిగే చికిత్సలో వుండే ప్రధానమైన చిక్కు ఎక్కడ వుందంటే రోగికిచ్చే రేడియో యాక్టివ్ అయోడిన్ సరిపైన మోతాదులో వదాలి. అందులో వుండే బిసోటోపులు గండమాలను మాత్రమే కరిగించి మిగతా శరీరానికి వీవిధమైన హాని చేయకుండా వుండాలి. ఈ కాంతియుతమైన అణు శక్తిని మానవులపై ప్రయోగించడానికి ముందు జంతువులమీద అనేక ప్రయోగాలు జరుపబడ్డాయి. చివరకుప్రొఫెసర్ ఇస్లాంబెకోవ్ విజయం సాధించాడు. ట్యూమర్లకు ఇచ్చే యీ చికిత్సకు ఆయన "కత్తిలేని శస్త్ర చికిత్స" అని పేరు పెట్టాడు.

ఒకరోజున కాదిర్ మక్సుమోవ్ అనే రోగి ప్రమాదకర పరిస్థితిలో ఇస్లాంబెకోవ్ అస్పత్రికి సంపబడ్డాడు, అతనికి 40 ఏళ్ళుంటాయి. అతడుండే పెర్గానా అనే పట్టణంలోని శస్త్ర వైద్యులు అతనికి అపరేషన్ చేయడానికి భయపడ్డారు. అతని గొంతుమీద వచ్చిన ట్యూమర్ (కణితి) ఎంత పెద్దదిగా వుందంటే అతనికి పూసిరి ఏర్పడడమే చాలా కష్టమై పోయింది. అతడు పడుకోలేకపోతే ప్రాణవాయువు చాలక అతని కాళ్ళు చేతులూ నల్లబడి పోయాయి. ఏ నిమిషంలోనైనా తని పోవచ్చుననే స్థితిలో వున్నాడు.

తనవద్దకు తీసుకొనిరాదగిన రోగిని పరీక్షించి ప్రొఫెసర్ ఇస్లాంబెకోవ్ ఇలా అన్నాడు: "కొంపా కొమ్మిడిపాళ్ళు ప్రతకడం కష్టం, అయినా మనం సాహసించి పని చేద్దాం" గొంతును ఆపరేట్ చేసినా సరే పెద్ద కణితి (ట్యూమర్) ఒకట గాలిపీల్చే గొట్టాన్ని అవరోధిస్తున్నట్టు కనబడింది. ఆ రోగి కొద్ది సెకనులపాటుకన్న బ్రతకడనిపించింది. అలాగే జరిగిందికూడా. కొద్ది సేపట్లోనే పూసిరి ఏర్పడం అగిపోయింది. వెంటనే ప్రొఫెసరు ఒక గోట్టాన్ని శ్వాసనాళంలోకి ప్రవేశ పెట్టాడు. దాని ద్వారా స్వేచ్ఛగా పూసిరి ఏర్పడం మొదలు పెట్టాడు. చాలా నెలల తరువాత అలోగి అంత స్వేచ్ఛగా గాలి ఏర్పడం అదే మొదటు. పోతే ఇక అబ్యూమర్ (కణితి) వి తొలగించాలి. ఇది చాలా చిక్కులతో కూడిన పనిగా కనిపించింది. ఎందుకంటే వైరాయిడ్ గ్రంధిలోని రక్తనాళాలు బాగా పెరిగిపోయి వున్నాయి. గళంలోనుంచి పోయేదమని బాగా వెడిపోయి వుంది. అయినప్పటికీ ఆయన శస్త్ర చికిత్సను చాలా నేర్పుగానే చేశాడు. కాని తయపడినంతపని జరిగింది. రోగి గుండె పనిచేయడం మానివేసింది. ఇది నిజమైన మరణంకాదని క్లినికల్ మరణమనికి ప్రొఫెసర్‌కు తెలుసు. అప్పుడు బ్రతికించడానికి అనేక ప్రక్రియలు చేశాడు. చివరకి విజయం సాధించాడు.

ప్రొఫెసర్ ఇస్లాంబెకోవ్ నయం చేసిన అనేకమంది రోగులలోపైనచెప్పిన అతడొకడు. ఇస్లాంబెకోవ్ వైరాయిడ్ గ్రంధులమీద వెయ్యి అపరేషన్లు చేశాడు, అందులో ఒక్కటి కూడా విపరంకాలేదు.

దీక్షతోచేసిన కృషిఫలితం

ఇస్లాంబెకోవ్ వృత్తిరీత్యా శస్త్రవైద్యుడు. అయన వైద్యుల కుటుంబంలోనుంచే వచ్చాడు.

ఇరవై ఏళ్ళక్రితం అతడు వైద్యశాస్త్రంలో మూడవ సంవత్సరం చదువుతూ వుండగానే తాష్కెంట్ మెడికల్ కాలేజీలోని విద్యార్థుల పరిశోధక సంఘ సమావేశంలో ఒక థీసిస్ సమర్పించాడు, ఆ కాలంలో గండమాలను గురించి వైద్యులకు ఎక్కువ తెలియదు. దానిపై ఆతడు సమర్పించిన థీసిస్ వైద్య నిపుణులను ఆకర్షించింది. దానిలో ఆ యువక వైద్య విద్యార్థి వైరాయిడ్ గ్రంధిలోక్కు విర్మాణాన్ని గురించి, అది చేసే పనిని గురించి దాని స్వభావాన్ని గురించి సమగ్రంగా వివరించాడు.

అప్పటినుంచీ అయన దానిమీదనే కేంద్రీకరించి గండమాలను నయం చేయడంలో నిపుణ వర్గములపై పరిశోధనలు చేశాడు. ఆయన రచనలు, శస్త్ర వైద్యుడుగా ఆయనకున్న నేర్పు ఆయనకు ఇతర దేశాలలో కూడా కీర్తిని సంపాదించి పెట్టాయి. ఆయన అనేక అంతర్జాతీయ వైద్య మహాసభలకు హాజరయ్యాడు.

ఇస్లాంబెకోవ్, ప్రొఫెసర్ యాల్కిన్ తురకుకోవ్ అనే జీవ రసాయన శాస్త్రజ్ఞునితో ఎక్కువగా కలిసి పనిచేస్తూ వుంటాడు. ప్రొఫెసర్ తురకుకోవ్, సోవియట్ విజ్ఞాన శాస్త్ర పరిషత్తుకు చెందిన తాష్కెంట్ ప్రమోగాత్మక క్లినిక్ వైద్య సంస్థలోని జీవ రసాయన శాస్త్ర లేబరేటరీ అధిపతి.

అంతర్జాతీయ కమ్యూనిస్టుపార్టీ ఉద్యమ నిర్మాత, ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీ అగ్రనాయకుడు కామ్రేడ్ మారిస్ థోరేజు తో హాజరలిస్తూ రాజమండ్రి 22 వ వార్డు కమ్యూనిస్టు పార్టీ శాఖ తీర్మానించింది.

ప్రపంచ కమ్యూనిస్టు మహాసభ తక్షణావసరం

(3 వ పేజీ తరువాయి)

లెనిన్ ఈ విషయాన్నే పదుమార్లు వక్కాణించారు.

"లాంఛనరీత్యాహస్తే, అంతర్జాతీయ మహాసభలుచేసే నిర్ణయాలకు వివిధ దేశాలలోని పార్టీలు బద్ధులు కావలసిన పనిలేదు. కాని ఈ నిర్ణయాలలో గర్భితమైవున్న నైతిక ప్రాధాన్యం దృష్ట్యా, ఈ నిర్ణయాలను సాధారణంగా అన్ని పార్టీలు పాటిస్తూనే వస్తున్నవి. తమ సొంత మహాసభలలోచేసిన నిర్ణయాలను పాటించినట్టుగానే వీటిని వివిధ పార్టీలు పాటిస్తున్నవి. ఇందుకు విస్పష్టంగా జరిగిన ఉదంతాలు నూటికి కోటికి ఒకటి రెండూ వుంటే వుండవచ్చు. "(లెనిన్, కలెక్టెడ్ వర్క్స్, ఇంగ్లీషు ఎడిషన్, మాస్కో, 13 వ సంపుటి, 82 వ పేజీ.)

ఇటు సోవియట్ నిర్మాణంలోను, అటు పెట్టుబడిదారీ దేశాలలోని కార్మికవర్గ విప్లవపోరాటంలోను కార్యాచరణఐక్యతను కాపాడడంకోసం, వర్తమానకాలంలోని విప్లవకర్తవ్యాలన్నింటిమధ్య కార్యాచరణ ఐక్యతను పాటించడంకోసం శ్రామిక పార్టీలన్నీ కలసి సమష్టిగా తమ కార్యక్రమాలను, దీక్లరేషన్‌ను, ప్రకటనను రూపొందించాయి. ఇదే వాటిలో స్పష్టంగా పేర్కొనబడింది. తమ అంతర్జాతీయ సమావేశాలు చేసిన అందరాలకు, చేసిన నిర్ణయాలకు సమష్టిగా కట్టుబడి వుండడానికి పార్టీలన్నీ ప్రతిన బూనాయి.

ఈ అంతర్జాతీయ క్రమశిక్షణకు ముఖ్యంగా ఆదరణలో ఏపే పార్టీలు కట్టుబడివుంటున్నాయో గమనించడం ఏమంత కష్టంకాదు. ఏపేపార్టీల చర్యలు ఉమ్మడి నిర్ణయాలకు అనుగుణంగా వుంటున్నాయో తేలికగానే గ్రహించవచ్చు. ఉమ్మడి నిర్ణయాలను అమలు జరపడానికి ఏ పార్టీ కృషిచేస్తున్నదో, వాటిని భంగపర్చడానికి ఏ పార్టీ ప్రాకులాడుతున్నదో తేలికగానే తెల్సుకోవచ్చు.

పోతే, మెజారిటికి మైనారిటీ బద్ధులైవుండాలన్న లెనినిస్టు సూత్రంపై చైనా నాయకులు చేస్తున్న దాడి విషయమై ఈ సందర్భంలో ఒకటి చెప్పక తప్పదు ఈ సమస్యకు సంబంధించిన లాంఛనాంశం నిజమైన కమ్యూనిస్టు లెవ్వరికీ అంతముఖ్యాంశం కాదని వక్కాణించక తప్పదు. కేంద్రీకృత నాయకత్వం అనేది ఒకటి లేదు కాబట్టే, కమ్యూనిస్టు ఉద్యమ ఐక్యతను కాపాడటంలో ప్రతి కమ్యూనిస్టుపార్టీకి బాధ్యత మరింత అధికమవుతున్నది. అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలోని ప్రతి ఒక దళం ఎప్పటికప్పుడు, ఇతర సోదర పార్టీల నాదిని ఎప్పటికప్పుడుపరీక్షిస్తూతదనుగుణంగా తమ "చేతిగడియాలనుసరిద్దుకోవడం" అన్నది ప్రతి దళంయొక్క నాయకత్వంపై పడుతున్న అంతర్జాతీయ బాధ్యత అవుతున్నది. ఒకవేళ ఏపార్టీ అయినా ఏ సమస్యపైన అయినా ఏకాకి అయినా, లేక మైనారిటీలోవున్నా, చలామణీ కావలసిన మెజారిటి అభిప్రాయాన్నిబట్టి, ఆ పార్టీ ఆత్మపరిశీలన చేసుకొని, పునరాలోచించుకొని, తన వైఖరులను మార్చుకోవలసి వుంటుంది.

దీనినిబట్టి, ప్రధానమైన, నిర్ణయాత్మకమైన సమస్యలపై నిజమైనఐక్యతను సాధించాలంటే ఒకరి అనుభవాన్ని మరొకరు అధ్యయనంచేసుకొంటూ, సహదరభావంతో అభిప్రాయాలను మార్చిడి చేసుకొంటూ, పరస్పరసంప్రతింపులు, సమాలోచనలు సాగించడం తప్ప మరొక మార్గంలేదు. సిసలైన మార్క్సిస్టు-లెనినిస్టులు చేసే పని అదే.

కాని, చైనా నాయకులు చేస్తున్నదేమిటి? తలెత్తిన అభిప్రాయ భేదాలను తగ్గించడానికి గాని, అధిగమించడానికిగాని, వాడు ఏ మాత్రం కృషి చేయకపోగా, వాటిని తీవ్రతరం చేయడానికే శతధా ప్రయత్నిస్తున్నాడు. వాడు నిందాపూర్వకమైన దాడులకు ఒడిగడుతున్నాడు. విద్రోహ చర్యలు సాగిస్తున్నాడు. ఇతరులను కాసించే పద్ధతిని, చీకటిలో పెట్టే పద్ధతిని వాడు చేపట్టాడు. కమ్యూనిస్టులమధ్య అభిప్రాయ భేదాలను తొలగించుకోవడానికి, ఐక్యతను పటిష్టం చేయడానికి అనుసరించవలసిన సహదర భావ పూర్వకమైన చర్చలకు వాడు స్వస్తి చెప్పాడు.

ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలో చీలిక ప్రమాదాన్ని వారించాలంటే, చైనా నాయకులు కమ్యూనిస్టు ఉద్యమంయొక్క ఉమ్మడి వేదికకు తిరిగిమళ్ళవలసివుంటుంది. మార్క్సిస్టు-లెనినిస్టు పార్టీలపై వాడు పాగిస్తున్న రాజకీయ పోరాటాన్ని విరమించవలసి వుంటుంది. కమ్యూనిస్టు ఉద్యమం లోపల పరస్పర సంబంధాలకు చెందిన లెనినిస్టు సూత్రాల ప్రాతిపదికపై పార్టీలమధ్య అభిప్రాయభేదాలను సద్దుబాటు చేసుకోవడానికి వాడు అంగీకరించవలసి వుంటుంది. ఇతర మార్క్సిస్టు - లెనినిస్టు పార్టీలపై వైమానస్య భావంతో ఇతర దేశాల కమ్యూనిస్టుల తమదేశంలోని కపటజీవుల బుర్రలను "కడగడం" చేసే కార్యక్రమానికి వాడు స్వస్తి చెప్పాలి.

మార్క్సిజం - లెనినిజం ప్రాతిపదికపై కమ్యూనిస్టు ఉద్యమంలో ఐక్యతను కాపాడడానికి పోరాడ పార్టీలు పాగిస్తున్న ఐక్యక్రియ ప్రశంసనీయమైనది. క్రియాశీలమైన పోరాటం ద్వారా మాత్రమే నిజమైన ఐక్యత సాధించ బడుతుంది. ఏ సమస్యమైన అయినా సరే యాంత్రిక మార్గాన్నిగాని, పరిణామాల పర్యవసానాన్ని గాని నమ్ముకొని కూర్చోరాదు.

సోదర పార్టీల మధ్య సంబంధాలను మరింతగా విస్తృతపర్చి, పటిష్టవంతంచేయాలి. వివిధ పార్టీల ప్రతినిధుల మధ్య తరచు సమావేశాలు జరుగుతుండాలి. ప్రపంచ కమ్యూనిస్టు సైన్యంలో ఐక్యతను కాపాడడానికి ఇవి చాలా అవసరం. ఒకసారి ఐక్యత అభిప్రాయసారూపం పాటించబడినంతమాత్రాన అవి వాటంతటవే కలకాలం కొనసాగ గలవని అనుకోరాదు" అని ఏకటా కృశ్చేవ్ హెచ్చరించాడు.

"సామాజిక జీవితంలో కొత్త కొత్త మలుపులు సంభవిస్తుంటాయి. వాటిని గురించి ఎప్పటికప్పుడు అందరూ చేస్తూ, నిర్ధారణలకు రావలసి వుంటుంది. అందుచేత వివిధ పార్టీల మధ్య, ప్రత్యక్షా మధ్య క్రమబద్ధమైన సమావేశాలు, సమాలోచనలు, పరస్పర అభిప్రాయ మార్పిడి మున్నగువాటి ద్వారా మాత్రమే నిజమైన ఐక్యత సాధించగలం" అని ఆయన వివరించాడు.

ఐక్యతా సాధనకు సాగించే పోరాటంలో మరొక అంతర్జాతీయ కమ్యూనిస్టు మహాసభ ముఖ్య ఘటం కాగలదు అలాంటి సభను పార్శ్వమైనంత త్వరలో ఏర్పాటు చేయాలని ప్రపంచంలోని అత్యధిక కమ్యూనిస్టుపార్టీలు కోరుతున్నవి. ఈ సమస్యపై వివిధ పార్టీల మహాసభలు, నాయకత్వ సంస్థలు చేసిన తీర్మానాలలో ఇదే అత్యంత చెల్లదైంది. కమ్యూనిస్టు ఉద్యమంలో ఇప్పుడు తలెత్తిన పరిస్థితి పట్ల ఆ తీర్మానాలు ఆందోళన వ్యక్తం చేశాయి. కమ్యూనిస్టు ఉద్యమ సాధారణ విధానాన్ని ఏమైనాసరే విలబెట్టాలని ఆ తీర్మానాలు ఉద్ఘాటించాయి. చైనా నాయకుల చర్యల మూలంగా ప్రత్యక్షమవుతున్న చీలిక ప్రమాదాన్ని నివారించడానికి గైకొనవలసిన చర్యలన్నింటిని తీసుకోవాలని ఆతీర్మానాలు కోరుతున్నాయి.

ఈనాడు కమ్యూనిస్టు ఉద్యమాన్ని ఎదుర్కొంటున్న తక్షణ సమస్యను సమష్టిగా పరిష్కరించడంలోను, అలాగే 1960 స్టేట్‌మెంటు తరువాత ఉత్పన్నమైన కొత్త అంశాలన్నింటిని సాధారణీకరించడంలోను సోదర పార్టీలన్నీ ప్రగాఢమైన శ్రద్ధాసక్తులను ప్రదర్శిస్తూ, చరిత్ర తమపై పెట్టిన బాధ్యతను నిర్వర్తించడానికి సయం బిగిస్తున్నాయి.

కమ్యూనిస్టు ఉద్యమంలో తలెత్తిన పరిస్థితిని చర్చించడానికి, అందరూ కలిసి రూపొందించిన విధానానికి అనుగుణంగా ఐక్యతను సాధించడానికిసంబంధించిన సమస్యలనుగురించి పరిశీలించడానికి సమావేశం ఏర్పాటు చేయాలని చెకొస్లావేకియా కమ్యూనిస్టులు తాపిస్తున్నారు. దుష్ట శక్తులన్నింటికీ వ్యతిరేకంగా సాగే పోరాటంలో మార్క్సిస్టు-లెనినిస్టు పార్టీలన్నీ కలసి రూపొందించిన వైఖరులనుకూడా, బలపర్చడానికి, అంతర్జాతీయ స్థాయిలో ముఖతత్వంతో కూడిన చ